క్లుప్తంగా

ఎక్సైజ్ సీఐగా కృష్ణారావు



పాతపట్నం: స్థానిక ఎక్సైజ్ సీఐగా కె.కృష్ణారావు బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా మన్యం జిల్లా నుంచి ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ అమలుచేస్తోందన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేసుకునే వీలుందన్నారు.

కలెక్టర్ ఆదేశాలతో చెత్త తొలగింపు



పరిశుభ్రమైన జమ్ము కూడలి

నరసన్నపేట: మండలంలోని జమ్ము కూడలి వద్ద పేరుకుపోయిన చెత్తను కలెక్టర్ స్వప్నిక్ దినకర్ పుండ్కర్ గమనించి ఎంపీడీఓ మధుసూదనరావుతోపాటు పంచాయతీ అధికారులకు హెచ్చరించడంతో బుధవారం తొలగించారు. పాతపట్నం వెళ్తున్న కలెక్టర్ జమ్ము కూడలి వద్ద ఉన్న చెత్తను గమనించారు. వెంటనే ఎంపీడీఓకు ఫోన్ చేసి పరిస్థితిని తెలియజేశారు. నడిరోడ్డుపై అంత చెత్త ఉంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే ఎంపీడీఓ.. పంచాయతీ ఈఓ ద్రాక్షాయినితో కలిసి వెళ్లి చెత్తను గమనించి పారిశుద్ధ్య కార్మికులతో వెంటనే తొలగించారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



శరన్నవరాత్రి ఉత్సవాలకు సిద్ధం చేసిన మండపం

నరసన్నపేట: స్థానిక దుర్గాభవానీ టాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం నుంచి 12వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు మండపాన్ని వైభవంగా తీర్చిదిద్దారు. అర్చకులు మావుడూరు జగదీశ్‌బాబు మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాల నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు టాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా ఏర్పాటు పూర్తిచేసినట్లు వివరించారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా టాక్సీ యూనియన్ స్టాండ్ వద్ద ఉత్సవాలు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు గమనించి సహకరించాలని కోరారు.

రక్తదానం.. ప్రాణదానం



రక్తదాతలను అభినందిస్తున్న మాజీ సర్పంచ్ అబ్బాయి, తదితరులు

హిరమండలం: అన్ని దానాల కంటే రక్తదానం మిన్న అని మాజీ సర్పంచ్ అంధవరపు అబ్బాయి అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ 7వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ వ్యవస్థాపకుడు పి.శ్రీధర్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. 35 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. విజయశ్రీ బ్లడ్ బ్యాంక్‌కు రక్తాన్ని అందించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రక్త దాతలను, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులను అభినందించారు.

స్థల పరిశీలన



లొకొండలో రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీఓ, అధికారులు

హిరమండలం: మండలంలోని లొకొండ, ఎంఎల్‌పురం రెవెన్యూ గ్రామాల పరిధిలోని సర్వే నంబర్ 666, 10 లలో నాలా చెల్లించాల్సి స్థలాలను టెక్కలి ఆర్డీఓ సుదర్శన దొర బుధవారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని స్థలాలను రెవెన్యూ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం స్థానిక రెవెన్యూ అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉప తహసీల్దార్ వెంకటరమణ, మండల సర్వేయర్ శ్యామలరావు, ఆర్ఐ వరప్రసాద్, వీఆర్వో, వీఆర్‌ఏ, సచివాలయ సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

ఆమదాలవలస: పట్టణంలో ప్రధాన రహదారిపై గల రామ మందిరంలో బుధవారం మహాలయ అమావాస్య సందర్భంగా పోలేరమ్మకు పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

గాంధీ బాటలో పయనిద్దాం

జాతిపిత మహాత్మాగాంధీ చూపించిన మార్గం ప్రతిఒక్కరికీ అనుసరణీయమని వక్తలు అన్నారు. గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, గ్రంథాయాల్లో జరిగిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొని.. గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీ అడుగు జాడల్లో నేటి యువత నడవాలని పిలుపునిచ్చారు. మానవాళి చరిత్రలో ఒక సమున్నత శిఖరం గాంధీజీ అన్నారు. మహాత్ముని ఆశయాలు, ఆలోచనలను పాటించాలన్నారు. దేశానికి స్వాతంత్య్ర సాధనలో బాపూజీ చేసిన త్యాగాలు, పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. పలుచోట్ల గాంధీ విగ్రహాలను ఆవిష్కరించారు.

– సాక్షి నెట్‌వర్క్



పొందూరు: తాడివలస హైస్కూల్లో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



ఆమదాలవలస: కంచ్రపేట వద్ద గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, నాయకులు



సరుబుజ్జిలి: చిగురువలసలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్



బూర్జ: మండల పరిషత్ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు



ఆమదాలవలస: కంచ్రపేట వద్ద గల గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జనసేన, బీజేపీ నాయకులు



ఆమదాలవలస: గాంధీ విగ్రహానికి పూలమాలలువేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



మెళియాపుట్టి: మండల పరిషత్ కార్యాలయం వద్ద గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు



నరసన్నపేట: పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



నరసన్నపేట: మహాత్మునికి విగ్రహానికి పూలమాల వేస్తున్న సిటిజన్ ఫోరం సభ్యులు



జలుమూరు: గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న అధికారులు, తదితరులు



సారవకోట: ఎమ్మార్సీలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు



సారవకోట: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న అధికారులు



పాతపట్నం: ఆస్పత్రి కూడలిలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



ఎల్.ఎన్.పేట: గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్న టీడీపీ అధ్యక్షుడు పెద్దకోట వెంకటరావు



ఎల్.ఎన్.పేట: గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ త్రినాథులు, వైఎస్సార్ సీపీ నాయకులు



పాతపట్నం: మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి క్యాంప్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హిరమండలం: కోరాడ పాఠశాల వద్ద గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు



హిరమండలం: సుబలయ పాఠశాల వద్ద గాంధీ, శాస్త్రి విగ్రహాలకు నివాళులర్పిస్తున్న నాయకులు



పోలాకి: మండల పరిషత్ కార్యాలయం వద్ద మహాత్మునికి విగ్రహానికి నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

ప్రత్యేక ప్యాకేజీ చెల్లించకపోతే పోరాటం చేస్తాం



బూర్లె శ్రీనివాసరావు

కొత్తూరు: వంశధార నిర్వాసితులకు సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీని వెంటనే చెల్లించకపోతే పోరాటం చేస్తామని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కృష్ణాపురంలో బుధవారం విలేకర్లతో మాట్లాడారు. వంశధార ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన సందర్భంగా కొత్తూరులో నిర్వహించిన బహిరంగ సభలో ప్రత్యేక ప్యాకేజీని చెల్లిస్తానని చంద్రబాబు ప్రకటించారన్నారు. జిల్లాకు చెందిన కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రితోపాటు స్థానిక ఎమ్మెల్యే.. ప్రత్యేక ప్యాకేజీ విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేయించాలన్నారు. ప్యాకేజీ పేరు చెప్పి నిర్వాసితుల ఓట్లను వేయించుకున్న చంద్రబాబుకు.. తన వంద రోజుల పాలనలో వంశధార నిర్వాసితుల సమస్యలు గుర్తుకు రాకపోవడం దారుణమన్నారు. గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందజేసిన అదనపు ప్యాకేజీల్లో కొంతమంది నిర్వాసితులకు సాంకేతిక కారణాలు చూపి అధికారులు చెల్లించలేదన్నారు. 2014–2019 సంవత్సరాల మధ్య టీడీపీ పరిపాలనలో నిర్వాసితులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. 2017లో నిర్వాసితులకు ముంపు గ్రామాల నుంచి నిర్దాక్ష్యిణంగా గెంటి వేస్తే.. టార్పాలిన్లు వేసుకుని నివాసాలు ఏర్పాటు చేసుకున్న దుస్థితిని గుర్తుచేసుకున్నారు. తిత్లీ తుఫాన్‌కు నిర్వాసితులు అతలాకుతలమైనప్పుడు అప్పటి చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అప్పటి టీడీపీ పాలనలో ఎన్నో కష్టాల పాలైన నిర్వాసితులకు నేడు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీలు చెల్లించి ఆదుకోవాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

అంగట్లో అంగన్‌వాడీ సరుకులు!



ఆమదాలవలసలోని ఓ దుకాణంలో బాలామృతం ప్యాకెట్ల బస్తాలు

ఆమదాలవలస: అంగన్‌వాడీ సరుకులు పక్కదారి పడుతున్నాయి. చిన్నారులకు అందించే పౌష్టికాహారం(బాలామృతం ప్యాకెట్లు) బస్తాలు ఆమదాలవలస పట్టణంలోని కంచ్రపేట(గాంధీజంక్షన్) వద్ద పాలప్యాకెట్ల దుకాణంలోదర్శనమిచ్చాయి. దీనిపై దుకాణాదారుడిని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పలేదు. ఆమదాలవలస ఐసీడీఎస్ కార్యాలయం నుంచే దుకాణానికి వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. ఓ ప్రైవేటు వ్యక్తి ఐసీడీఎస్ కార్యకలాపాలలో నిత్యం చక్రం తిప్పుతూ బాలామృతంతో పాటు ఇతర పౌష్టికాహారం ప్యాకెట్లను బహిరంగ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు. సదరు వ్యక్తి అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి కార్యకర్తలను బెదిరిస్తూ నిత్యం ఇక్కట్లుకు గురిచేస్తూ వారివద్ద కొంత మొత్తాలను కూడా వసూలు చేస్తున్నట్లు పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు వాపోతున్నారు. ఈ విషయాన్ని బయటపెడితే రాజకీయంగా కేంద్రాలపై దాడులు చేయించి అక్రమంగా ఇరికిస్తారని వారంతా భయపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి బాలామృతం బస్తాలు బహిరంగ మార్కెట్‌లోకి ఎలా వచ్చాయో దర్యాప్తు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌కు ఎంపిక







కె.వి.టి.పుష్ప మోక్షిత అనూజ

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికయ్యారు. త్రో బాల్ విభాగంలో కె.వి.టి.పుష్ప, వాలీబాల్ విభాగంలో కె.మోక్షిత, పి.అనూజ ఎంపికయ్యారని ఇన్‌చార్జి హెచ్‌ఎం ఆర్.రూపవతి, వ్యాయామ ఉపాధ్యాయుడు గణపతిరావు తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో వీరు ప్రతిభ చూపారన్నారు.

నేడు గ్రామ సభ

నరసన్నపేట: స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు ఈఓ ద్రాక్షాయిని బుధవారం తెలిపారు. ఏడాదికి నాలుగు గ్రామ సభలు చట్టబద్ధంగా నిర్వహించాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

నేటినుంచి దుర్గాదేవి ఉత్సవాలు

సరుబుజ్జిలి: మండలంలోని కొత్తకోటలో గురువారం నుంచి దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు భక్త కమిటీ అధ్యక్షుడు డోల రామకృష్ణ బుధవారం తెలిపారు. ప్రతీరోజు అమ్మవారికి విశేషమైన పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించనున్నట్లు, అనంతరం విజయదశమి రోజున అమ్మవారి తిరువీధి నిర్వహిస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మెళియాపుట్టి: మండలంలోని చాపర రాజరాజేశ్వరీ పీఠంలో ఈ నెల 3 నుంచి 9వ తేదీ వరకు తొమ్మిది రోజులపాటు దసరా శరన్నరాత్రి ఉత్సవాలు, శ్రీచక్రపూజ నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి వనమాలి వెంకట రమణమూర్తి శర్మ బుధవారం తెలిపారు. ఈ తొమ్మిదిరోజుల పాటు ప్రత్యేక పూజలు, చివరిరోజు రాత్రి లలితా హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతీరోజు వందల సంఖ్యలో భక్తులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలి

బూర్జ: ఉపాధి హామీ పనులు ప్రజా ఉపయోగకరంగా ఉండాలని ఏపీడీ పంచాది రాధ అన్నారు. మండలంలోని వైకుంఠపురంలో బుధవారం 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సర్పంచ్ బొడ్డేపల్లి వెంకట సత్యం ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ ఉపాధి హామీ పని దినాలు, వేతనాలు, సీసీ రోడ్లు, ఉద్యానవనాల పెంపకం గురించి వివరించారు. ఉపాధి హామీ పథకం అంటే కేవలం చెరువు గట్లలో, చెరువులో పూడికతీతలు కాకుండా రైతులకు అన్నివిధాలుగా ఉపయోగపడేలా పనులు చేపట్టాలన్నారు. ఏపీఎం వి.రాజ్‌కుమార్, క్యూసీ డీఈ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, నాయకులు పాల్గొన్నారు.

హామీలు ఏమయ్యాయి బాబూ?

- ప్రజలను మోసం చేస్తున్న సీఎం చంద్రబాబు
- పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలపై సీఎం చంద్రబాబు, కూటమి నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి బుధవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పేరుతో హామీలు ఇచ్చిన చంద్రబాబు, లోకేష్, పవన్‌లు ఎందుకు అమలు చేయటం లేదో ప్రజలకు బహిరంగంగా తెలియజేయాలన్నారు. బుధవారం పాతపట్నం వచ్చిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్నాయుడు, అచ్చెన్నాయుడులు ఒకరికి మించి ఒకరు అన్నట్లుగా అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారిపట్టించారన్నారు. వంద రోజుల పాలనలో ఎన్ని హామీలు అమలు చేశారో? మిగిలిన హామీలు ఎందుకు అమలు చేయలేదో? ఎందుకు చెప్పుకోలేకపోతున్నారని నిలదీశారు. గెలిచిన వెంటనే మెగా డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పటివరకు ఎందుకు నోటిఫికేషన్ విడుదల చేయలేదన్నారు. టెట్ పరీక్షల అంటూ గత మూడు నెలలుగా కాలక్షేపన చేస్తున్నారని ఆరోపించారు. మెగా డీఎస్సీ అంటే కనీసం 50 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, కేవలం 16 వేలు పోస్టుల భర్తీకే మెగా డీఎస్సీ అని చెప్పుకోవటం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పేరుతో పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ.20వేలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు.. ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ఈ ఏడాది ఖరీఫ్ సాగు సీజన్ ముగుస్తోందన్నారు. ఈ ఏడాది విత్తనాలు, ఎరువులు కొరత ఏర్పడటంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి అధిక ధరలకు కొనుగోలు చేసుకున్నారని గుర్తుచేశారు. రైతులంటే చంద్రబాబుకు చులకన భావమన్నారు. అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేస్తుంటే వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మహిళల కోసం ఇచ్చిన హామీల్లో మూడు గ్యాస్ సిలెండర్లు, నెలకు రూ.1500, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం ఏమయ్యాయన్నారు. గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా జ్వరాలు వ్యాపించి వందలాది మంది మరణిస్తుంటే సరైన వైద్యం అందివ్వలేదని దౌర్భాగ్యంలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. డెంగీ, మలేరియా, వైరల్, విష జ్వరాలు పడగవిప్పాయని.. ప్రభుత్వం ఎందుకు స్పందించటం లేదన్నారు. పాతపట్నం ఎమ్మెల్యేను అడ్డం పెట్టుకుని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు ఇసుక అక్రమ వ్యాపారం చేసుకుంటున్నారని ఆరోపించారు. పాతపట్నం నియోజకవర్గానికి వంద రోజుల పాలనలో ఏం చేశారని ఆమె ప్రశ్నించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రూ.3 వేల కోట్లు ఖర్చు చేసి అనేక అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తుచేశారు.

12 మద్యం షాపులు మంజూరు



మాట్లాడుతున్న సీఐ రమణమూర్తి

నరసన్నపేట: స్థానిక ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ పరిధిలో 12 షాపులు మంజూరు చేయడం జరిగిందని సీఐ వి.వి.రమణమూర్తి, ఎస్‌ఐ గురుమూర్తి తెలిపారు. బుధవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ నరసన్నపేట మండలంలో 8, పోలాకి మండలంలో 4 ప్రభుత్వం కేటాయించినట్లు చెప్పారు. వీటిని ప్రైవేట్‌గా నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని, ఆసక్తి గలవారు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఒక్కో దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలన్నారు. ఆన్‌లైన్ ద్వారా 9వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని, 11వ తేదీన లాటరీ పద్ధతిన దుకాణాలు కేటాయిస్తామన్నారు. రెండు మండలాల్లోని అన్ని దుకాణాలకు మొదటి సంవత్సరం రూ.65 లక్షలు, రెండో సంవత్సరం రూ.71.5 లక్షలు లైసెన్స్ ఫీజుగా నిర్ణయించారని తెలిపారు. పూర్తి వివరాలకు నరసన్నపేట ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు.

7 మద్యం దుకాణాలు..

కొత్తూరు: స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న కొత్తూరు, హిరమండలం మండలాల్లో ఉన్న ఏడు మద్యం షాపుల నిర్వహణకు (లైసెన్స్ పొందేందుకు) అర్హులైన వారినుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఎస్‌ఐ శ్రావణి బుధవారం తెలిపారు. కొత్తూరు మండలానికి నాలుగు, హిరమండలం మండలానికి మూడు మద్యం షాపులు మంజూరయ్యాయన్నారు. షాపుల లైసెన్స్‌ల కోసం ఈ నెల 1 నుంచి 9 తేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతుందన్నారు. దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు ఫీజు తిరిగి ఇవ్వబడదన్నారు. దరఖాస్తుదారులకు లాటరీ విధానం ఈ నెల 11 తేదీన ఉదయం 8 గంటల నుంచి శ్రీకాకుళం అంబేడ్కర్ ఆడిటోరియంలో నిర్వహిస్తామన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి



సరుబుజ్జిలి: మొక్కలు నాటుతున్న ఉపసర్పంచ్ నర్సింహప్పారావు



హిరమండలం: అవలంగి పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

సరుబుజ్జిలి: పర్యావరణ పరిరక్షణకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పురుషోత్తపురం పంచాయతీ ఉప సర్పంచ్ పైడి నర్సింహప్పారావు తెలిపారు. పచ్చదనం–పరిశుభ్రత అంశంపై బుధవారం గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలు, సచివాలయం ఆవరణాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బుడుమూరు అనిల్‌కుమార్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

హిరమండలం: పర్యావరణ పరిరక్షణకు పాటుపడదామని అవలంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బి.గొల్లవాడు అన్నారు. స్వచ్ఛతా హీ సేవా ముగింపు కార్యక్రమంలో భాగంగా గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ కాలుష్య రహిత పర్యావరణానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఏపీ ఎన్జీసీ ఆధ్వర్యంలో అమ్మ పేరున మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగిస్తున్నామన్నారు. ఇప్పటివరకు పాఠశాలలో 159 మొక్కలు నాటి వాటిని సంరక్షించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు ధనుంజయరావు, జి.రమేష్, కృపానంద్, శర్మ, రత్నకుమార్, ఎస్ఎంసీ చైర్మన్ జి.వెంకటరావు, గ్రామపెద్ద పి.లీలామోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.